# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 198 బుధవారం 28 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


## తెలంగాణ సర్కార్ మరో
# కీలక నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన సర్కార్.. ఇప్పుడు మరో దరఫా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమైంది. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాలు సేకరించనుంది. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన దరఖాస్తులు



2 లో

# రాజముద్రనే మార్చేస్తారా ?

- ఇది అధికారికమా..అనధికారికమా
- వరంగల్ ఫ్లెక్సీపై కెటిఆర్ ఆగ్రహం



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలంగాణ రాజముద్రను మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఇది అధికారిక నిర్ణయమా లేక అనధికార నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. అసలు ఏం జరుగుతుందో కనీసం మీకైనా తెలుసా అంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వ చిహ్నాలైన కాకతీయ తోరణం, చార్మినార్‌లతో ఈ వెకిలి పనులు ఏంటంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ లేని రాజముద్రతో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇది.. ఈ కొత్త చిహ్నం ఎవరు, ఎప్పుడు ఆమోదించారంటూ నిలదీశారు. ఒకవేళ ఆమోదించకపోతే అధికారులు ఎందుకు దీన్ని వాడారన్నారు. దీనికి కారకులెవరో కనుక్కొని వారిపై చర్యతీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజముద్రను అధికారులు ఇష్టారీతిగా వినియోగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని తక్కువ చేసేలా రాజముద్రలో

మిగతా 2 లో



కవిత పర్మినెంట్‌గా జైల్‌లో ఉండాలా?

## తలసాని ఆగ్రహం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు ఐదు నెలలుగా తీహాడ్ జైలులో ఉన్న కవిత.. సుప్రీం బెయిల్ మంజూరు చేయడంతో విడుదలకానున్నారు. కవితకు సుప్రీం బెయిల్ మంజూరు చేయడంపై ఆ పార్టీ నేత,

మిగతా 2 లో


## టీచర్లు లేక పాఠశాలలు మూసివేత

- గిరిజన ప్రాంతాల్లో 43 స్కూళ్ల మూత
- సిగ్గు చేటని వ్యాఖ్యానించిన హరీష్ రావు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడటమంటే పాలకులు సిగ్గుతో తలదించుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, తాగునీరు, రైతు రుణమాఫీ విషయాల్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారని, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ హరీశ్ రావు ఎక్స్ (ట్విటర్) వేదికగా ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో...



## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

- సెప్టెంబర్ 3 వరకూ జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు : ఢిల్లీ లిక్కర్ పాలసీకి సిబీఐ నమోదు చేసిన కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎలాంటి ఊరట దక్కలేదు. కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని సెప్టెంబర్ 3న తేదీ వరకూ రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా మంగళవారంనాడు పొడిగించారు. ఇంతకుముందు విధించిన

2 లో

## యుద్ధరంగంగా మారిన కోల్‌కతా రోడ్లు

- విద్యార్థులపై వాటర్ కేనన్లు, టియర్ గ్యాస్


కోల్‌కతా, తెలంగాణ ముచ్చట్లు : ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా 'నబన్నా అభియాన్' పేరుతో విద్యార్థులు మంగళవారంనాడు రోడ్లెక్కారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలనే డిమాండ్లతో విద్యార్థి సంఘం 'పశ్చిమబంగా ఛాత్రో సమాజ్' చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. విద్యార్థులకు, పోలీసులకు మధ్య తలెత్తిన ఘర్షణలతో కోల్‌కతా రోడ్లు యుద్ధరంగంగా మారారు. హౌరా బ్రిడ్జి నుంచి ఆందోళనకారులను

2లో



## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

– ఘనంగా స్వాగతించిన ఆలయ అధికారులు



యాదగిరిగుట్ట, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం యాదాద్రి ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నారసింహుడికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత గవర్నర్‌కు ఆలయ అర్చకులు వేదాశీర్వ చనం అందించగా, అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందచేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మంగళ, బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. రోడ్డు మార్గాన యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కలెక్టరేట్ సమావేశ

మిగతా 2లో...

చట్టబద్ధంగానే

## గెస్ట్‌హౌజ్ నిర్మాణం

- పట్నం మహేందర్ రెడ్డి వివరణ

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ నిబంధనల ప్రకారమే గెస్ట్ హౌస్ నిర్మించుకున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. హిమాయత్ సాగర్‌లో నిర్మించిన గెస్ట్ హౌస్‌పై ఆయన వివరణ ఇచ్చారు. చెరువులు ఆక్రమించి కట్టిన నిర్మా ణాల కూల్చివేతను సమర్థిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి చెరువు భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించలేదు. నిబంధనల ప్రకారం లేదని తేలితే

మిగతా 2లో...

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్



- ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ మంజూరు
- దర్యాప్తు పూర్తి కావడంతో బెయిల్‌కు అర్హురాలు
- సుప్రీం ద్విసభ్య ధర్మాసం వెల్లడి

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు ఎట్టకేలకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో గత ఐదు

2 లో

# సంపాదకీయం

## బీసీ యువతరమా, కదలిరమ్ము!

పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా బీసీల రిజర్వేషన్ల సాధన, కులగణన కోసం ఉద్యమించే సమయం ఆసన్నమైంది. ఈ చారిత్రక సందర్భంలో బీసీ విద్యార్థి యువత చారిత్రక పాత్రను పోషించే సమయం వచ్చింది. తెలుగు నేల మీద ఎగిసిన ఎన్నెన్నో ఉద్యమాలకు, విప్లవాలకు ప్రాణాలిచ్చి ప్రాణం పోసిన బీసీ యువకుల వారసత్వం చరిత్ర పుటల్లో నిక్షిప్తంగానే ఉంది. మారోజు వీరన్న శంఖం ఊది మొదలుపెట్టిన బీసీ అస్తిత్వ పోరాటాలన్నీ ఇపుడు తిరిగి మొలకెత్తవలసిన సమయం వచ్చింది. రైల్వేస్టేషన్లలో చేతిపనులు చేసి చదువుకుని దేశ రాజకీయ చిత్రపటంలో పాలక రంగంలో రెండవ స్థానానికి ఎదిగిన శివశంకర్ తన ఆత్మకథలో 'అదొక్కటే ముగింపు' అన్న సారాంశాన్ని బీసీ యువతరం తమ మెదళ్ళకెక్కించుకోవాలి. మహాత్మ జ్యోతిబా పూలే బహుజనుల కోసం చేసిన పోరాటాలను, తమిళనాడులో రామస్వామి పెరియార్ నేతృత్వంలో కదిలిన ద్రవిడ కజగంల చరిత్రను గుర్తు తెచ్చుకోవాలి. న్యాయ శాఖమంత్రిగా అంబేద్కర్ రాజీనామా చేసి పార్లమెంట్ మెట్ల మీద కండ్ల నీళ్ళు ఎందుకు పెట్టుకున్నాడో ప్రతి బీసీ యువతరం ఊరూరా తిరిగి చాటింపు వేసి చెప్పాలి. రాం మనోహర్ లోహియా, సోషలిస్టు ఉద్యమాల నుంచి యూపీ, బిహార్‌లలో ఏ విధంగా బీసీలు ముఖ్యమంత్రులయ్యారో, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల నుంచి పల్లె రచ్చబండల దాకా చర్చల కుంపట్లు రాజేసి చెప్పే బాధ్యతను యువతరం భుజస్కంధాలపై వేసుకోవాలి. మండల్ కమిషన్ పుట్టుకకు జరిగిన ఉద్యమ నేపథ్యాలను, ఆ కమిషన్‌ను అమలు జరపాలని పార్లమెంటు ముందు రెండు వారాలు దీక్ష చేసిన కన్షీరాం, దేశవ్యాప్తంగా ఎగిసిన ఉద్యమాలను, అన్ని పార్టీలలో అగ్రవర్ణ నాయకత్వాలు పన్నిన కుట్ర రాజకీయాలను బీసీ యువతరం విప్పి చెప్పాలి. బీసీ ఉద్యమాలు చేపట్టి తమిళనాడు రాష్ట్రం సాధించుకున్న హక్కుల్ని చాటి చెప్పాలి. తమిళ బీసీ అస్తిత్వ స్ఫూర్తి నేటి ఉద్యమానికి ఎంత అవసరమో బీసీ యువతరమే విశ్లేషించి వాడవాడలా చాటి చెప్పాలి. బీసీ విద్యార్థి యువత తమ చదువులు తాము చదువుకుంటూ, ఉద్యోగాల కోసం పోటీ పరీక్షల్లో పోటీ పడుతూనే, తమ జాతుల కులాల హక్కుల కోసం సమాంతర పోరాటం చేయక తప్పదు. బీసీల హక్కుల సాధన అన్నదాన్ని నిరంతర ఉద్యమంగా ముందుకు తీసుకుపోవాలి. పల్లె నుంచి పట్నం దాకా పట్నాల నుంచి మహానగరాల దాకా ఎక్కడి వాళ్ళు అక్కడనే ఉండి, తమ రోజువారి పనులు కొనసాగిస్తూనే, స్థానిక సంస్థల నుంచి పార్లమెంటు దాకా రిజర్వేషన్ల సాధన, కులగణనపై సమాంతర బీసీ ఉద్యమాన్ని నిర్మించేందుకు యువతరం కీలక భూమికై నిలవాలి. రాజ్యాంగంలోని 16(4), 15(4), 243, 340 ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా అధ్యయం చేసి, వాటిని ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చెప్పి, రెండు కోట్ల మంది బీసీలను ఒక్కతాటిపైకి తెచ్చే పని చేయాలి. బీసీ యువత విద్యార్థులు నిర్మించబోయే ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని 1 లక్ష మంది బీసీ ఉపాధ్యాయులు, వేలాది మంది బీసీ లెక్చరర్లు, ప్రొఫెసర్లు భావజాల ఆయుధాలను అందిస్తారు. "మేమెంతో మాకంత" అన్న నినాదం సమాజాన్ని ముక్కలు చేసే ఉద్యమం కాదని, అది రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి చేసే ఉద్యమమని వాడవాడలా చాటి చెప్పాలి. పాలించే లక్షణాలు బీసీలకు లేవా? అన్న ప్రశ్న ప్రతి బీసీ ఇంటి గడప దగ్గర లేవాలి. బీసీలకు దక్కాల్సిన అధికారిక వాటాల్ని ఎవరు తన్నుకుపోతున్నారో పూసగుచ్చినట్లు చెప్పాలి. "పంచాయతి నుంచి పార్లమెంటు దాకా బీసీలకు సమవాటాకై పోరు" అన్న ఏకవాక్య నినాద ఉద్యమం ప్రతి బీసీ స్వప్నం కావాలి. సామాజిక న్యాయం కోసం బీసీ యువత గొంతును విప్పి ప్రళయగర్జనలు చేయాలి. బీసీ యువత "మరో బీసీ ప్రపంచం కోసం" నడుంకట్టి ముందుకు సాగాలి. బీసీ ఉద్యమాన్ని సిద్ధాంతీకరించడానికి బీసీ మేధావులు, విద్యావంతులతో లోతుగా అధ్యయనాన్ని చేయించే కార్యక్రమాన్ని చేపట్టాలి. ఉద్యమ భావజాల వ్యాప్తికి బీసీ నవతరం, యువతరం పూనుకోవాలి. పంచాయతీ నుంచి పార్లమెంటుదాకా బీసీల సమవాటా కోసం జరుగుతున్న ఉద్యమానికి బీసీ యువతరం కదిలిరావాలి. మీకోసం... మీ బీసీ ప్రపంచం ఎదురుచూస్తోంది.

## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

మందిరంలో 25 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన రచయితలు, కళాకారులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించిన అనంతరం సరస్సును సందర్శించనున్నారు. అక్కడి నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంలోని కోటగుళ్లను సందర్శించి పూజలు చేస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపురంలోని లక్నవరం సరస్సు వద్దకు చేరుకొని హరిత రిసార్ట్‌లో ఇతర అధికారులతో కలిసి రాత్రి బస చేయనున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు లక్నవరం నుంచి హనుమకొండ జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 29న మధ్యాహ్నం 2.20 గంటలకు ఆలేరు మండలంలోని కొలనుపాక జైన దేవాలయాన్ని, సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 5.15 గంటలకు భువనగిరి కలెక్టరేట్‌లో రచయితలు, కళాకారులు, ప్రముఖులు, రాష్ట్ర జాతీయ అవార్డు గ్రహీతలను కలుస్తారు.

# కవిత పర్మినెంట్‌గా జైల్‌లో ఉండాలా?... తలసాని ఆగ్రహం

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...కవితకు బెయిల్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఇది మోటివేటెడ్ కేసని స్పష్టత వచ్చిందన్నారు. 11మందిని అప్రువర్స్‌గా మార్చారన్నారు. వందల కోట్ల కేసని చెప్పి ఒక్క రూపాయి రికవరి చేయలేదని జడ్జిలే స్పష్టంగా చెప్పారన్నారు. బెయిల్ వచ్చిన తర్వాత కొందరు చేస్తున్న కామెంట్స్ మంచిది కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అవమానించేలా మాట్లాడటం సరికాదన్నారు. బాధ్యతగల వ్యక్తులు మాట్లాడటం మంచిదికాదన్నారు. కేసులో ఉన్నవారందరికీ బెయిల్ వచ్చిందని.. కవితకు ఎలా బెయిల్ వచ్చింది అనడం హాస్యాస్పదమన్నారు. అంటే కవిత పర్మనెంట్‌గా జైల్‌లో ఉండాలా? అంటూ మండిపడ్డారు. న్యాయమూర్తులను అవమానించేలా మాట్లాడటం బాధాకరమని తలసాని శ్రీనివాస్ అన్నారు.

సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు: దాసోజు

దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. కవితకు బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఈడీ ,సీబీఐల దర్యాప్తు తీరును తీవ్రంగా ఆక్షేపించాయని.. వారి వ్యాఖ్యలతో ఈ కేసు నిలవదని స్పష్టమైందన్నారు. కవిత ఓ ఫైటర్ అని చెప్పుకొచ్చారు. జైలు నుంచి విడుదలయ్యాక పార్టీ బలోపేతం కోసం ఆమె పోరాటం కొనసాగుతుందన్నారు. బీజేపీతో పొత్తులో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందని కాంగ్రెస్ నేతలు మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు వాదనకు నిలవవన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి అని..ఆ పార్టీ నేత సిసోడియాకు ఇదే కేసులో బెయిల్ వస్తే కాంగ్రెస్ స్వాగతించి కవిత విషయం వచ్చే సరికి వేరే విధంగా మాట్లాడటం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీ ఆప్ కుమ్మక్కయినట్టాఅని ప్రశ్నించారు. తప్పుడు వాదనలతో కాంగ్రెస్ ప్రజల్లో మరింత పలుచన కావొద్దని హితవుపలికారు. బీఆర్ఎస్‌కు బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదని దాసోజు శ్రవణ్ మరోసారి స్పష్టంచేశారు.

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్

నెలలుగా తీహార్ జైలులో ఉన్న ఆమె విడుదల కానున్నారు. ఈ మేరకు సుప్రీం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఈడీ తరఫున ఏఎస్‌జీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని పేర్కొంది. దీంతో ఇక నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సి ఉందని అభిప్రాయపడింది. అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ)ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. దిల్లీ మద్యం విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్ళై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు దిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరఫున రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్ళై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది. ఈ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100కోట్ల ముడుపులు ఆప్‌కు హవాలా మార్గంలో అందాయని అభియోగం మోపింది. గతేడాది మార్చిలో కవితకు నోటీస్ జారీ చేసి విచారించింది. ఆ తర్వాత మరోమారు కూడా సమన్లు జారీ చేసింది. అవి మహిళలకు ఉన్న హక్కులను ఉల్లంఘించేలా ఉన్నందున వాటిని కొట్టేయాలని ఆమె గత ఏడాది మార్చి 15న సుప్రీంకోర్టును ఆశ్రయించి అప్పట్లో ఉపశమనం పొందారు. సరిగ్గా ఈ ఏడాది అదే రోజు ఆమెను ఈడీ అరెస్టు చేసింది. ఇదే కేసులో ఆప్ నేత మనీస్ సిసోడియాకూడా ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో కవతకు కూడా ఏరట దక్కడం ఖాయమని బిఆర్ఎస్ నేతలు భావిస్తూ వచ్చారు.

# తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం

స్వీకరించిన సర్కార్.. ఇప్పుడు మరో దరఫా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమైంది. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాలు సేకరించనుంది. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. కాగా, మంగళవారం నాడు స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టీవ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో అధికారులకు సీఎం కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజుల పాటు మరోసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి భూ బదలాయింపు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణానికి ఆర్కిటెక్ట్స్‌తో డిజైన్లు రూపొందించాలన్నారు. వచ్చే 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిని నిర్మించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్లు ఉండాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి.

# టీచర్లు లేక పాఠశాలలు మూసివేత

చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మితమవుతుంది.. కానీ కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు తరగతి గదుల్లో చదువుకు నోచుకోని పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటి కాదు రెండు కాదు 43 పాఠశాలలు.. అదీ గిరిజనులుఅధికంగా నివసించే ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక మూతపడటమంటే పాలకులు సిగ్గుతో తలదించుకోవాన్నారు. ప్రభుత్వ తప్పిదం వల్ల గిరిజనులు ప్రాథమిక విద్యకు దూరం కావడం క్షమించరాని నేరమని తెలిపారు. కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించింది ఉన్న స్కూళ్లను మూత వేయడానికా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని మూతపడ్డ 43 ప్రభుత్వ పాఠశాలలను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. టీచర్ల నియామకం జరిగేవరకు విద్యా వాలంటీర్లను నియమించాలని విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు లేరన్న కారణంతో రాష్ట్రంలో ఏఒక్క పాఠశాల కూడా మూతపడకుండా చూడాలని, వెంటనే ముఖ్యమంత్రి స్థాయిలో విద్యాశాఖపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపాలని ఎక్స్ వేదికగా కోరారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మితమవుతుందని, కానీ కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు చదువుకు నోచుకోని పరిస్థితి దాపురించిందని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ తప్పిదం వల్ల గిరిజనులు ప్రాథమిక విద్యకు దూరం కావడం క్షమించరాని నేరమంటూ ధ్వజమెత్తారు.

# యుద్ధరంగంగా మారిన కోల్‌కతా రోడ్లు.. విద్యార్థులపై వాటర్ కేనన్లు, టియర్ గ్యాస్

చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ కేనన్లు, బాష్పవాయువు ప్రయోగించారు. రాష్ట్ర సచివాలయం నబన్నా వరకూ విద్యార్థులు చేపట్టిన ర్యాలీని రోడ్లపైనే పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను బద్దలు కొట్టేందుకు ఆందోళనకారులు ప్రయత్నించారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఆందోళనలు నిర్వహించేందుకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకుంటూ టియర్ గ్యాస్, జల ఫిరంగులను ప్రయోగించారు. కాగా, ర్యాలీలతో అశాంతిని రెచ్చగొట్టేందుకు కుట్ర జరుగుతోందంటూ అధికార తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. నిరసన ప్రదర్శన నేపథ్యంలో కోల్‌కతా పోలీస్ జ్యురిష్‌డిక్షన్‌లో 25 మంది ఐపీఎస్ అధికారులతో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్ర సెక్రటరీకి దారితీసే మార్గాల్లో 30 మంది ఐపీఎస్ అధికారులతో భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసన ర్యాలీలు చట్టవిరుద్ధమంటూ జిల్లా యంత్రాగం ప్రకటించినప్పటికీ 'నబన్నా అభియాన్' ర్యాలీతో ముందుకు వెళ్లాలని పశ్చిమబంగా ఛాత్ర సమాజ్ నిర్ణయించింది. రెండు ప్రధాన ర్యాలీలను ప్లాన్ చేసింది. సెంట్రల్ కోల్‌కటాలోని కాలేజ్ స్క్వేర్ నుంచి ఒక ర్యాలీ, హౌరాలోని సాంత్రగచ్ఛి నుంచి మరో ర్యాలీలి తలపెట్టింది. దీంతో హౌరాలో 2,000 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. నలుగురు ఏడీజీలు, 13 మంది డీఐజీలు, 15 మంది ఎస్పీ ర్యాంక్ అధికారులు పర్యవేక్షణలో ఈ ఏర్పాట్లు చేశారు. నాలుగు వాటర్ కేనన్ ట్రక్కులను కూడా అందుబాటులో ఉంచారు. ఉదయం నుంచి పోలీసులు చేపట్టిన భద్రతా చర్యలతో కోల్‌కతా, హౌరాలో వాహనాల రాకపోకపోకలపై తీవ్ర ప్రభావం పడింది.

# రాజముద్రనే మార్చేస్తారా ?

మార్పులు చేసే ప్రతిపాదన ముందుకు తెచ్చింది. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం అత్యుత్సాహం చూపి రాజముద్రను మార్చారు. ఎల్ఆర్ఎస్‌పై సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం హెల్ప్ డెస్క్ బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇందులో తెలంగాణ రాజముద్ర మార్చేశారు. అధికారిక రాజముద్ర కాకుండా కొత్తగా చేసి పెట్టారు. అధికారులు రాజముద్రను మార్చడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ చారిత్రక గొప్పదనాన్ని తెలిపేలా రాజముద్రలో కాకతీయ కళాతోరణాన్ని పెడితే, మున్సిపల్ కార్పొరేషన్ విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శిస్తున్నారు. వరంగల్ నగర ఔన్నత్యాన్ని తగ్గించేలా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట...సెప్టెంబర్ 3 వరకూ జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

కస్టడీ గడువు నేటితో ముగియడంతో కేజ్రీవాల్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు. సీబీఐ దాఖలు చేసిన నాల్గవ ఛార్జిషీటుపై నిర్ణయాన్ని కూడా రౌస్ ఎవెన్యూ కోర్టు రిజర్వ్ చేసింది. ఈ ఛార్జిషీటులో కేజ్రీవాల్, మరో ఐదుగురి పేర్లను సీబీఐ చేర్చింది. సెప్టెంబర్ 3న దీనిపై కోర్టు విచారణ జరపనుంది. సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఆప్ చీఫ్ కేజ్రీవాల్ ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్నారు. కాగా, ఎక్సైజ్ పాలసీ కేసులో బెయిలు కోరుతూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సెప్టెంబర్ 5వ తేదీకి సుప్రీంకోర్టు ఇంతకుముందు వాయిదా వేసింది. అఫిడవిట్ సమర్పించేందుకు మరింత గడువు కావాలని సీబీఐ కోరడంతో అత్యున్నత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కేజ్రీవాల్ తనకు బెయిల్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ ఒక పిటిషన్, సీబీఐ అరెస్టుకు వ్యతిరేకంగా మరో పిటిషన్ వేసారు. అయితే సీబీఐ తమ సమగ్ర అఫిడవిట్‌లో ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన కీలక నిర్ణయాలన్నీ కేజ్రీవాల్ డైరెక్షన్‌లో నాటి ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో కలిసి తీసుకున్నవేనని సీబీఐ ఆరోపణగా ఉంది. అయితే ఈ ఆరోపణలను ఆప్ తోసిపుచ్చుతూ కేజ్రీవాల్‌ను జైలులోనే ఉంచేందుకు బీజేపీ, సీబీఐ కుట్రపన్నుతున్నాయని చెబుతోంది.

# చట్టబద్ధంగానే గెస్ట్‌హౌజ్ నిర్మాణం

నేనే కూల్చివేస్తాను. 111 జీవో పరిధిలో చాలా మంది మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వం అనుమతిస్తేనే నిర్మించుకున్నాం. నా గెస్ట్ హౌస్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయమని చెప్తున్నా. పట్టాభూమిలోనే నా గెస్ట్ హౌస్ ఉంది. అక్కడికి దగ్గర్లోనే చాలా ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడారని భావిస్తున్నానని చెప్పారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సారూ జర చూడు మా రోడ్డు



- ఈ రహదారిలో ఉన్న కల్వర్టులో ప్రయాణం కష్టతరంగా ఉంది
- ఈ రోడ్డుపై నాలుగు సార్లు తిరిగితే నడ్డి విరిగాల్సిందే
- గత పాలకులు ఆదమరిచారు. ఈ పాలకులు  ఆరంభమే లేదు
- గతుకుల రోడ్ల గందరగోల ప్రయాణంతో అవస్థలు పడుతున్న ప్రయాణికులు





**స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు :** నియోజకవర్గానికి కాస్త దూరంలో స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని  తానేదార్ పల్లి, విశ్వనాథపురం, తీగారం, ఈ గ్రామాల రోడ్డు పాలకులకు కానరావడం లేదా...?

గ్రామాల్లో ప్రధాన రహదారుల పరిస్థితి చాలా అధ్వానంగా మారిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రోడ్లపై ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలతో రాత్రి వేళల్లో అటు వైపు వెళ్ళే వాహనదారులు గమ్యం చేరటం ప్రమాదకరంగా మారింది. ఇది గతంలో మట్టిని తరలించిన టిప్పర్ లారీల వల్ల ఇప్పుడు గ్రామం సూరారం గ్రామం మధ్యలో మైనింగ్ పెద్దపెద్ద లారీలు గ్రానైట్ తీసుకోవడం వల్ల భారీ గుంతలు ఏర్పడుతున్నాయి దీనిని ఏ అధికారులు పట్టించుకోవడం లేదు దీనికి తోడు ఈ గ్రామం వైపు ఉ న్న రహదారికి కల్వర్టుల సమస్య ఇప్పటికీ గ్రానైట్ ను టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రతి రోజు రాత్రి, పగలు అధిక సంఖ్యలో టిప్పర్లు అధిక లోడుతో ఈ రోడ్లపై ప్రయానిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదకర స్థాయిలో గుంటలు ఏర్పడ్డాయి. ప్రజలు ప్రశ్నించిన ప్రతి సారి గుంతలను తాత్కాలికంగా మట్టితో పూడుస్తున్నప్పటికి, అధిక లోడ్ టిప్పర్ల వల్ల కొద్దీ రోజులకే తిరిగి గుంటలు ఏర్పడుతున్నాయి. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి అధికారులు ఇప్పటికైనా గుంటలను మట్టితో కాకుండా తారు తో పూడ్చాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోడ్లపై ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తగా వెళ్ళాలని ప్రజలు సూచిస్తున్నారు.

**నాలుగు సార్లు తిరిగితే నడ్డి విరిగాల్సిందే**

రహదారిలో రెగ్యులర్‌గా వాహనాల్లో తిరిగితే మాత్రం నడ్డి విరగాల్సిందే. నడుం చుట్టూ బెల్టు బిగించాల్సిందే.. అంతటి ఘోరంగా ఉంది ఆ రహదారి.. వర్షాలకు ఏర్పడిన గుంతలకు ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆ రహదారిలో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది.

**నిత్యం రద్దీగా ఉండే రహదారి**

ఈ రహదారి ఎల్లప్పుడూ రద్దీగా ఉంటుంది. ఈ రోడ్లపై ఏర్పడిన గతుకులు గుంతల వల్ల ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు, రోడ్ల దుస్థితి తమ నడ్డిని విరుస్తున్నాయని వాపోతున్నారు. అంతేకాకుండా ఈ రోడ్డుపై ప్రయాణం చేయడం వలన వాహనాలకు పదేపదే టైర్లు మార్చాల్సి వస్తోంది. పదే పదే సర్వీస్ చేయించడం వల్ల, ఆరోగ్య సమస్యలు తలెత్తడం వల్ల అయ్యే ఖర్చు భరించలేకున్నామని తమ బాధను వ్యక్తపరిచారు. రోజూ ప్రయాణికులను ఎక్కించుకొని తిరిగే ఆటోవాలాల పరిస్థితి కూడా ఇంతేనని చెప్పుకొచ్చారు. ఈ రోడ్లలో సుమారు మూడు నుండి నాలుగు అంగుళాల లోతులో గుంతలు ఉండటం, అందులో ఉన్న కాంక్రీట్ రాళ్లు కూడా బయటకు రావడంతో వాహనదారులు వాహనాన్ని అదుపు చేయడం కష్టతరం కావడం వల్ల పదేపదే ప్రమాదాలకు గురవుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఇదే రోడ్డుపై యథేచ్ఛగా ఇసుక, గ్రావెల్ మట్టిని తరలించడం ద్వారా ఈ రోడ్లకు ఈ దుస్థితి ఏర్పడిందని, ఇసుకకు రవాణా వాహనాలకు చలానాల ద్వారా రుసుము వసూలు చేసే ప్రభుత్వ యంత్రాంగం కాస్త ఈ రోడ్ల దుస్థితిని పరిశీలించి మరమ్మత్తులు చేపట్టి ఉంటే బాగుంటుందని ప్రతిఘటించారు. రానుంది వర్షాకాలం కావడంతో ఇప్పుడే రోడ్ల మరమ్మతులను పూర్తి చేయకుంటే ఈ రోడ్లు మరింత దుస్థితికి చేరుకుని రవాణా కష్టతరం అవుతుందని వాహనదారులు వ్యాఖ్యానించారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు గతుకుల రోడ్డుపై దష్టి పెట్టి గోతులను గుంతలను పూడ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

**ప్రయాణికుల గోడు**

ఎటు చూసినా ఏముంది.. గతుకులు.. అతుకులే.. ద్విచక్రవాహనంపై వెళ్లాలన్నా గగనమే.. లేచిపోయిన రాళ్లు.. పేరుకుపోయిన మట్టి..హా హాపక్కపక్కనే కనీకనిపించకుండా గోతులు..హా హా హా ఈ రహదారుల్లో ప్రయాణికులు మాత్రం నరకం చూస్తున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక ధవళేశ్వరం బ్యారేజ్ రోడ్డు.. ఆ రోడ్డుపై తిరిగితే.. బైక్ అయినా కారు అయినా షెడ్డుకు తీసుకెళ్లాల్సిందే.. ఇలాహా హాఏ రోడ్డు చూసినా అధ్వానమే.. అయినా అటు నాయకుల్లోనూ.. ఇటు అధికారుల్లోనూహా కదలిక లేదు.. అయ్యా నాయకులుహా గడపగడపకూ కాదు.. రోడ్డు రోడ్డుకు వెళ్లండి.. సమస్యను పరిష్కరించండి..హా అని అంటున్న ప్రయాణికులు.

**సానుకూలంగా స్పందించిన కడియం**

స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు మంగళవారం నాడు రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెలెదే వెంకన్న , ఆధ్వర్యంలో తానేదార్ పల్లి  గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రోడ్డు ప్రీతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ విశ్వనాదపురం నుండి తమ్మడపల్లి (జీ) వరకు ఉన్న రోడ్డు ను డబల్ రోడ్ గా మార్చి మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యేను కోరామని అంతేకాకుండా గ్రామంలో డబల్ సీసీ రోడ్డు కూడా వేయవలసిందిగా కోరడంతో దీనిపై వెంటనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించారని అతి త్వరలోనే పూర్తి చేస్తానని పార్టీ నాయకులకు, గ్రామ ప్రజలకు కూడా కచ్చితమైన హామీ ఇచ్చాడని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్చుడు ఎర్రెడ్డి లింగారెడ్డి , మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య, ముఖ్య నాయకులు మాజీ ఉప సర్పంచ్ మంతెన ఇంద్రసేన రెడ్డి -హరిత, మాజీ వార్డ్ మెంబర్స్  ఉప అధ్యక్షుడు చుక్క రమేష్, మంతెన హరీష్, ఆకుల సంధ్య-కృష్ణం రాజు, దుంపల పద్మ రెడ్డి, మాచర్ల కుమార స్వామి, మార్క రాజు, బాస్కుల నర్సయ్య, గాదె సుధాకర్,ఆకుల నవీన్ ,గజావెల్లి దయాకర్, ఇల్లందుల అరుణ్ , చిరంజీవి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. పాల్గొన్నారు.




# మద్దిగట్ల గ్రామం లో వాడవాడలా శ్రీకృష్ణుని ఊరేగింపు

**వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మదిగట్ల గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణుని ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ.. నిత్య జీవము, సత్యమార్గము, మోక్ష ద్వారము అన్ని కృష్ణుడే అని భగవద్గీత సారాంశమైన బ్రహ్మ కర్త, భక్తి యోగ సమాచారం తీసుకుని నిజమైన మార్గమును ఆచరించాలని తెలియజెప్పడం కోసమే కృష్ణుడి ఊరేగింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. పెద్దమందడి మండలంలోని గట్ల ఖానాపూర్, వెల్టూర్, మదిగట్ల గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణుని ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మద్దిగట్ల కమిటీ అధ్యక్షుడు



సభ్యులు రాఘవేంద్రాచారి రవి కుమార్ మనోహర్ రమేష్ సుదర్శన్ యాది శంకర్ మంజుల సబిత శిరీష మాజీ ఎంపీపీ డాక్టర్ రఘు నాగన్న బుచ్చిలింగం సుదర్శన్ కుమ్మరి బాలయ్య పెద్దమందడి ఏఎస్ఐ హరిచంద్ర గౌడ్ %డ% గ్రామ యాదవులు తిరుపతయ్య నాగేష్ నాగన్న కృష్ణయ్య రాము సర్పంచ్ బసవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన, ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమం

**(ప్రకాశం జిల్లా), తెలంగాణ ముచ్చట్లు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలోని డ్యాప్కు లీడ్ ఎన్జీవో - మదర్ ల్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు “మీకు తెలుసా?” హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన, ఇంటెన్సిఫైడ్ ఐఇసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మదర్ ల్యాండ్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్.శ్రీనివాసరావు  మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు చూడకుండా ఎలాగా సమాజములో కలసి మెలసి ఉండాలనీ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ ఆర్ టి మందులు,ఎ పి సాక్స్ యాప్ , టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి వివరించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఉ ద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హరేరామ్ మాట్లాడుతూ పిల్లలు చెడు వ్యసనాలకు లోనై వారి బంగారు భవిష్యత్తు ను చిద్రం చేసుకోవద్దని, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి సామాజిక మాధ్యమాలైన ఇన్స్టాగ్రామ్ , ఫేస్బుక్ లాంటి వాటి ద్వారా అవగాహన పెంచుకొని సక్రమమైన మార్గంలో జీవించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు, మదర్ ల్యాండ్ సొసైటీ సిబ్బంది కె.నాగమణి, ఎ.సుభాషిణి, ఎమ్. వెంకటరావు పాల్గొనడం జరిగింది.

## యస్.బి.ఐ.టి. లో ఉద్యోగ ప్రణాళికలపై

# అవగాహనా సదస్సు





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** మన భవిష్యత్తు నేడు మనం చేసే చర్యలపై ఆధారపడి ఉంటుందని యస్.బి. ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలియజేసారు. స్థానిక కళాశాలలో మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, వాటి కోసం రచించవలసిన ప్రణాళికలపై అవగాహనా సదస్సులో కృష్ణ ప్రసంగిస్తూ కళాశాలలో చేరిన మొదటి రోజునుండే విద్యార్థులు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, తద్వారా పోటీ ప్రపంచంలో మనుగడ సులభతరమవుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. ఈ అవగాహనా సదస్సులో ఒరాకిల్, హెరేడియస్ మరియు వోడ్మేడ్ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిదులను పిలిపించి, వారి అనుభవాలను, వారి ప్రణాళికలను విద్యార్థులతో పంచుకోవడం ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేసం కలిగించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. లెర్నింగ్ పాత్స్, ఆన్లైన్ ప్లాట్ఫామ్స్, ఓపెన్ సోర్స్ వంటి ఆధునిక వనరుల గురించి విద్యార్థులకు అవగాహాస కలిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్  తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను వారు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శతాబ్ది చక్రబోర్తి, అప్లికేషన్ డెవలపర్, ఒరాకిల్, యాష్ గుప్త, అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్- 2, హైరాడస్, జయకుమార్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్- 2, మాడ్మేడ్ ఇండియా, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డాఎఎ యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రెవెన్యూ, హౌజింగ్ అధికారులతో రెవెన్యూ, హౌజింగ్ పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, ప్రభుత్వ భవిష్యత్ అవసరాలకు, పరిశ్రమలు, అభివృద్ధి కి స్థలాలు ఎంతో అవసరమన్నారు. రఘునాధపాలెం మండలంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాల నియంత్రణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. మైనింగ్, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ కి అడ్డుకట్ట వేయాలన్నారు. ఖమ్మం అర్బన్ మండలం గోళ్లపాడు చానల్ పై ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ జీవో 58, 59 లపై న్యాయబద్ధంగా లేని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి స్థలాలను స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ ఏర్పాటు, రక్షణ చర్యలు చేయాలన్నారు. రోడ్డు ఆక్రమణలు, అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్నచోట ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. రోడ్ల విస్తరణ పై దృష్టి పెట్టాలన్నారు. ఎస్ఎస్పీ భూములకు సంబంధించి చట్టబద్ధంగా స్థలాల పంపిణీ, ఆక్రమణలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. చెరువులు, కాల్వల స్థలాల పరిరక్షణ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద ఏరోజుకారోజు తడి, పొడిచెత్త వేరుచేయడం, డిస్పోజ్ చేయడం జరగాలన్నారు. రహదారుల కిరువైపుల మొక్కలు నాటేటప్పుడు, విస్తరణ, కరంట్ లైన్లను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్ అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నిర్మాణం చేపట్టిన అన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి, అధికారులు అన్ని కాలనీలు సందర్శించి, నిర్మాణ పనుల పరిస్థితి ని తనిఖీ చేయాలన్నారు. ప్రారంభించిన ఇండ్లు పునాది, లెంటల్, స్లాబు వరకు, తుది దశలో ఉన్న ఇండ్ల పరిస్థితి వారిగా సమగ్ర నివేదిక సమర్పించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి, లబ్దిదారులకు అందజేయడానికి అవసరమైన నిధుల వివరాలు సమర్పించాలని మంత్రి అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గుర్తించిన స్థలాల పరిరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితిపై అధికారులు నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, హౌజింగ్ ఇఇ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన

- 9 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి మహిళల చేత శంకుస్థాపన
- డిసెంబర్ 31 నాటికి తుమ్మలపెట్ట రోడ్డు పనులు పూర్తి
- టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి




**కావలి,తెలంగాణ ముచ్చట్లు** : తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేసస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు తెలిపారు.. మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలో కావలి మండల, కావలి పట్టణ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన 9 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేపట్టి తుమ్మలపెంట చేరుకొని రూరల్ మండలంలోని అన్ని గ్రామాల మహిళలను కలుపుకొని శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు.. డిసెంబర్ 31నాటికి రోడ్డు పనులు పూర్తి చేసి నూతన సంవత్సర వేడుకలు ఆ రోడ్డు పై చేసుకునేలా చేస్తామని అన్నారు.. ఐదేళ్లపాటు అనుభవించిన నరకానికి విముక్తి కలిగిస్తూ, రూరల్ మండలం గ్రామాల్లోని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఆ రోజు ముందుకు వచ్చి పాదయాత్రలో భాగస్వామ్యంలో అవ్వాలని, రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని, ఆరోగ్యం సహకరించని వారు ముందుగా తుమ్మలపెంట చేరుకోవాలని ఆయన కోరారు. పట్టణ వాసులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలపాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ఎ పాల్గొన్నారు..

## లైసెన్సుడు ల్యాండ్ సర్వేయర్స్ అసోసియేషన్

# జిల్లా అధ్యక్షులుగా పెసరు బొందయ్య

**-ఏకగ్రీవంగా జిల్లా కమిటీ ఎన్నిక**





**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:** లైసెన్సుడు ల్యాండ్ సర్వేయర్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన పెసరు బొందయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రములోని ఏకశిలా పార్కులో లైసెన్సుడు ల్యాండ్ సర్వేయర్ల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్సుడు ల్యాండ్ సర్వేయర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీని యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహేశ్వర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పెసరు బొందయ్య,ఉపాధ్యక్షులుగా ఉల్లి మహేశ్వర్,చుంచు రవి,కార్యదర్శిగా కొలిపాక రమేష్,కోశాధికారిగా క్రాంతి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెసరు బొందయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు తోటి సర్వేయర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సర్వేయర్ల సమస్యలను పరిష్కరించేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన లైసెన్సుడ్ ల్యాండ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు బోధన కు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన మెరుగుపరచడానికి ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులు, ఇంగ్లీష్ మాధ్యమ ఉపాధ్యాయులతో ఇంగ్లీష్ బోధనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో అర గంట క్రీడలకు అన్ని తరగతుల వారికి, అరగంట ఇంగ్లీష్ బోధన ఎంపిక చేసిన తరగతుల వారికి తప్పక ప్రతిరోజు కేటాయించాలని, ఈ దిశగా రోజువారి టైం టేబుల్ రూపకల్పన చేయాలని అన్నారు. తరగతిలో సంభాషణ పూర్తిగా ఇంగ్లీష్ లో జరిగేలా చూడాలన్నారు. ప్రతి విద్యార్థి, గ్రామర్ దోషాలున్న ఇంగ్లీష్ లో మాట్లాడగలిగేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. తెలుగు మీడియం చదివి, తెలుగు ప్రాధాన్యతతో ఉన్న ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ పై పట్టు కలిగేలా శిక్షణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు తదితర వాటిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి, ఇంగ్లీష్ మాధ్యమంలో విద్యార్థులను తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్బి ప్యానెళ్లను ఇంగ్లీష్ పై పిల్లలకు ఉత్సాహం కలిగేలా మంచి కాంటెంట్ గల గేయాలు, చిత్రాలు ప్రదర్శించి వారి దృష్టిని ఇంగ్లీష్ పై మళ్లేలా చూడాలన్నారు. నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపికచేసి, ప్రయోగాత్మకంగా ఒక ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటుచేయాలని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. భాష అనేది ఒక ఆయుధమని, ఈ దిశగా ఇంగ్లీష్ భాష పిల్లలు నేర్చుకోవాలనే ఆకాంక్ష కలిగేలా ఉపాధ్యాయులు చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఏఎంఓ జి. రవి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జగదీష్, రామనాధం, వసంత, ఎస్. రవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నాం

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : వర్షపు నీటితో ఇబ్బందులు తలెత్తకుండ డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి నగరంలోని 29వ డివిజన్ ప్రకాష్ నగర్ లో రూ. 95 లక్షల వ్యయంతో నిర్మించనున్న వర్షపు నీటి డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. నిర్మాణ పనులు నాణ్యత తో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు కొప్పెర సరిత ఉపేందర్, మేడారపు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, గజ్జల లక్ష్మి వెంకన్న, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# కవిత విడుదల పట్ల బిఆర్ఎస్ శ్రేణుల హర్షం

## - బాణాసంచా పేల్చి సంబరాలు

తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల : బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పై విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మండల ప్రధాన చౌరస్తాలో మంగళవారం సాయంత్రం బాణాసంచా కాచ్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల మండల అధ్యక్షుడిగా నవీన్





తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: మండల కేంద్రంలో మంగళవారం నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు అరిగెల శ్రీరాం అధ్యక్షతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోనాయిచలం గ్రామానికి చెందిన శ్రీరాముల నవీన్ ఎన్నికయ్యాడు. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా సింగారపు యాకయ్య, కోశాధికారిగా కొలిపాక రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తిప్పారపు యోగేశ్వర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యదర్శి రఘుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, సలహాదారు ప్రభాకర్, నాయకులు అభినాష్, సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే




తెలంగాణ ముచ్చట్లు : మన టిడిపి యాప్ ను అత్యధికంగా వినియోగించి సామాజిక మధ్యమాల్లో తెలుగుదేశం పార్టీ కి విశేష ప్రచారం కల్పించిన అంబటి కిషోర్ చౌదరి, ప్రళయకావేరి సాయి శివరాం, దేవరపాటి నాగేశ్వరరావు, కావలి జగన్ మోహన్ రావు, తటవర్తి సాయి చరణ్, పట్నం బాలకృష్ణ, నక్కల రవి, కంచర్ల సీతారామయ్య లకు తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా సంతకం చేసి పంపిన ప్రశంసాపత్రాలను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు.. ఇలాగే పార్టీ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## -దేవరుప్పుల మండల ఎస్సై సృజన్ కుమార్



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల : గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రజలందరూ ప్రశాంతంగా ఆహ్లాదకర వాతావరణంలో జరిగేలా ఉత్సవ కమిటీలు సహకరించాలని దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ కోరారు. మంగళవారం వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీస్ స్టేషన్ ఆవరణలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సెప్టెంబర్ 07వ తేదీన వినాయక చవితి పురస్కరించుకొని నవరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, నిమజ్జన వేడుకలకు అధికార యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తుందని, విగ్రహాల ఏర్పాటు చేసే ముందు ఆయా ప్రాంతాల పరిధిలోని ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్ లైన్ లో నమోదు చేసుకుని పోలీస్ స్టేషన్ లో అనుమతులు పొందాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ శాఖ నిర్దేశించిన సమయంలోనే లౌడ్ స్పీకర్లు వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఉపయోగించాలని కోరారు. కమిటీ సభ్యులు ప్రజల్లో చైతన్యం పెంచాలని, మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం కోసం ట్రాన్స్ కో నిర్దేశించిన రుసుం చెల్లించి ప్రత్యేక కనెక్షన్ పొందాలని, ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించి ఉత్సవాలు సక్రమంగా జరిగేలా చూడాలని వివాదాస్పద స్థలాలలో విగ్రహాలు ఏర్పాటు చేయొద్దని సూచించారు. మండపాల వద్ద రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వొద్దని, విగ్రహ మండపాల వద్ద ప్రతిరోజు కమిటీ సభ్యులలో ముగ్గురు తప్పనిసరిగా ఉండాలని, నిమజ్జనం రోజున గుర్తించిన మార్గాల ద్వారానే విగ్రహాలను తరలించాలని అన్నారు. సెప్టెంబర్ 5వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డీజే లకు ఎలాంటి అనుమతులు లేవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ మసూద్, పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చవితి పందిళ్ళ ఏర్పాటుకు అన్‌లైన్ అనుమతి తప్పనిసరి

## - రసాయన రహిత వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయండి - చవితి పందిళ్ళ నిర్వహణలో భద్రత చర్యలను పాటించండి - జిల్లా కలెక్టర్ డా. జి. సృజన




విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు : వినాయక చవితి పండుగా సందర్భంగా జిల్లాలో వినాయక పందిళ్ళు ఏర్పాటు చేసే నిర్వహకులు తప్పనిసరిగా అన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలని, సాధ్యమైనంత మేరకు రసాయన రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లతో చవితి పందిళ్ళను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సంబంధిత అధికారులకు సూచించారు. వినాయక చవితి పందిళ్ళ నిర్వహణ, విగ్రహాల నిమజ్జన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. జి. సృజన మంగళవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా జిల్లాలో పందిళ్ళను ఏర్పాటు చేసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకునేందుకు చవితి పందిళ్ళను ఏర్పాటుచేసే నిర్వహకులు అన్‌లైన్ ద్వారా మాత్రమే పోలీస్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పందిళ్ళ ఏర్పాట్లకు నిర్వహకులు అన్‌లైన్ ద్వారా చేసుకున్న ధరఖాస్తులను పోలీస్, అగ్నిమాపక, నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు అనుమతి మంజూరు చేయాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు కానీసం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకుని వారి వివరాలు గుర్తింపు కార్డులను అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్ళు విగ్రహాల ఏర్పాటుకు ప్రైవేట్ స్థలమైతే స్థల యాజమాని నుండి, ప్రభుత్వ స్థలం అయితే సంబంధిత పంచాయతీ మున్సిపల్ అధికారుల అనుమతి పొంద వలసి ఉంటుందన్నారు. ఏర్పాటు చేసే విగ్రహం ఎత్తు బరువు ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం మార్గం ఉపయోగించే వాహన వివరాలను ముందుగానే పొందుపరచాలన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల మాత్రమే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత మేరకు మట్టి విగ్రహాలు లేదా రసాయన రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకునేలా నిర్వహకులు ప్రోత్సహించాలన్నారు. పందిళ్లలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్లు వద్ద ఎటువంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. పందిళ్లలో ఏర్పాటు చేసే విద్యుత్ అలంకరణ వలన షార్ట్ సర్క్యూట్‌లకు తావులేకుండా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లను సిద్దంగా ఉంచాలని మత్స్య శాఖ అధికారులను, ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్యఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలో 2328 విగ్రహాలు, నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా పందిళ్లను ఏర్పాటు చేసుకునే నిర్వహకులు అన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలని సూచించడం జరిగిందన్నారు. పందిళ్ల వద్ద పోలీస్ పహర ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పందిళ్లలో అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. భద్రత కొరకు రాత్రి సమయంలో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు కాపాల ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ప్రదేశాలలో క్రేయిన్‌లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రదేశాలలోనే కాకుండా కాలువలు నదీ పరివాహక ప్రాంతాలలో విగ్రహాలను నిమజ్జనం చేసే అవకాశాలు ఉంటాయని అటువంటి ప్రదేశాలను ముందుగానే గుర్తించి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎంపి కావ్య



తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: హన్మకొండలోని మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య చేతుల మీదుగా పాలకుర్తి మండలం లోని గూడూరు గ్రామానికి చెందిన ముత్యాల మంజుల కూతురు శివానికి రూ,60,000 విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, కొంతం నాగేష్ పాల్గొన్నారు.

# ప్రభాకర్ రెడ్డికి మంత్రి పొంగులేటి అభినందనలు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక వ్వడం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సమాజానికి, పాఠశాల విద్యార్థులకు ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడు ఎంపికవ్వడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు.

# పెట్రోల్ పైప్ లైన్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు విషయంలో తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



ప్రకాశం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్. గోపాలకృష్ణ సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామం లో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కృష్ణపట్నం టు హైదరాబాద్ వరకు పెట్రోల్ పైప్ లైన్ విషయంలో సర్వే నెం. 470/3 లో య. 0.61సెంట్ల భూమి లో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు విషయం లో తనిఖీ చేసియున్నారు. ఈ తనిఖీ లో రెవిన్యూ డివిజనల్ అధికారి, ఒంగోలు , తహసీల్దార్ సింగరాయకొండ, సింగరాయకొండ ఆర్ఐ ప్రవీణ్ , సోమరాజు పల్లి వీఆర్వో ధారా వెంకటాద్రి , మరి కొంతమంది అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రభుత్వ హెరీమియో కళాశాలలో మళ్ళీ పిజి కోర్సులు

గుడివాడ,తెలంగాణ ముచ్చట్లు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతోనే డాక్టర్ గురురాజు ప్రభుత్వ హెరీమియో కళాశాలలో పిజి కోర్సులకు జాతీయ హెరీమియో మండలి ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్లతో కలసి మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడారు. గత వైసిపి పాలన వల్ల గుడివాడ హెరీమియో కళాశాలలో పి.జీ కోర్సులు రద్దు చేడం జరిగిందన్నారు.

# రైతుల కు ఏలాంటి కొర్రీలు, ఆంక్షలు విధించకుండ రుణమాఫీ చేయాలి

## -రుణమాఫీ పై కాంగ్రెస్ పూటకో డ్రామా చేస్తుంది
## - పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
## - తిమ్మాపూర్ మండల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, రుణమాఫీ పై రోజుకో నాటకమాడు తుందని, రెండు లక్షల రుణమాఫీ కొరకు అనేక ఆంక్షలు కొర్రీలు పెట్టి రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. మంగళవారం తిమ్మాపూర్ మండల శాఖ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో కొత్తపెల్లిలోని ఫంక్షన్ హాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల ప్రోగ్రాం ముఖ్యసమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9 నాడే మొదటి సంతకం రూ. 2 లక్షల రుణమాఫీ పై రుణం ఎత్తేస్తానని సోనియా గాంధీ మీద ఒట్టేసి చెప్పిన రేవంత్ రెడ్డి మాట మీద నిల్చోలేదన్నారు. ఆ తర్వాత ఇదే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో బ్యాంకర్లతో సమావేశం పెడితే.,2 లక్షల రుణం మాఫీ కోసం రూ. 49 వేల కోట్లు కావాలని బ్యాంకర్లు చెబితే, దీన్ని తప్పించుకునేందుకు చావు తెలివితేటలు స్టార్ట్ చేయటం మొదలుపెట్టాడనీ విమర్శించారు. ఒక్క ఏడాది కడుపు కట్టుకుంటే రూ. 40 వేల కోట్లు కట్టేస్తా అని 9 వేల కోట్లు కట్ చేసి మీడియా ముందు మాట్లాడిన రేవంత్ రెడ్డి,పార్లమెంట్ ఎన్నికల నాటికి ఇక ప్రజలు తనను నమ్మరని భావించి.. ఎక్కడికి పోతే అక్కడ దేవుళ్ల మీద ఒట్టేసి ఆగస్ట్ 15కు రుణమాఫీ చేస్తా అని ప్రగల్బాలు పలికి నమ్మించే ప్రయత్నం చేశారన్నారు.ఆగస్ట్ 15 పోయినారుణమాఫీ కాలేదనీ, దేవుళ్లను కూడా ఈ రేవంత్ రెడ్డి మోసం చేసిండని ఆయన దుయ్యబట్టారు.రూ. 49 వేల కోట్ల నుంచి రూ.17 వేల కోట్లకు రైతు రుణమాఫీని తీసుకొచ్చారనీ.. అదన్నా నిజం అనుకుందామనుకుంటే, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రైతులకు రూ. 7,500 కోట్లు మాత్రమే వేసినం అని ఆయనే మీడియా ముఖంగా చెప్పారన్నారు.

రైతు రుణమాఫీ కావాల్సిన రూ. 49 వేల కోట్లు కు .... రూ. 7,500 కోట్లతో సరిపెడదాం అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. క్యాబినెట్ మీటింగ్లో 32 వేల కోట్లకు రైతు రుణమాఫీని ఫైనల్ చేసి, బడ్జెట్లో 26000 కోట్లు కేటాయించి, ప్రస్తుతం 17వేల కోట్ల రూపాయల కాకి లెక్కలు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. రూ. 7,500 కోట్లతోనే రుణమాఫీని ఖతం చేద్దామని చూస్తే బిజెపి ఊరుకోదని, రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. రైతులందరికి మొత్తం రూ. 2 లక్షలు రుణం మాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని విడిచిపెట్టేది లేదని , బిజెపి పోరాటం ఆపేది లేదన్నారు. అలాగే సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి బిజెపి శ్రేణులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 2014లో పార్టీలో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ జరిగిందని, పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపికి గుర్తింపు లభించిందని, గతంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి ఆ ఖ్యాతి ఉండేదని, 2014 తర్వాత దాన్ని వెనక్కి నెట్టిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించడానికి ప్రధాన కారణం పార్టీ క్యాటరింగ్ అని, బిజెపి క్యాడర్ బేస్డ్ పార్టీ అని, వ్యక్తుల కోసం కాకుండా దేశం కోసం పనిచేసే పార్టీ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పోలింగ్ బూత్ స్థాయి నుండి విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జెడ్పిటిసి, సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ ఎడ్ల జోగిరెడ్డి, దండు కొమరయ్య, మండల ప్రధాన కార్యదర్శులు తిరుపతి, అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులలో అవక తవకలు

**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు :** గొంపల్లి గ్రామస్తుల పట్లా ఉపాధి పనిలో అవకతవకలు జరిపిన తప్పుడు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి కలెక్టర్ స్పందించాలి, తప్పు చేసిన అధికారుల పట్ల కలెక్టర్ నిర్లక్ష్యం సరికాదు, తప్పు చేసిన అధికారులను ఇప్పటివరకు ఎందుకు సస్పెండ్ చెయ్యలేదు. బాధిత ప్రజలకు సమాధానం చెప్పాలి, ఉపాధి పనిలో నష్టపోయిన గొంపల్లి గ్రామ ప్రజలకు న్యాయం జరగాలి, లేని ఎడల బాధిత ప్రజలకు న్యాయం జరగడం కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తాం, ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ డిమాండ్, చర్ల మండల పరిధిలోని గొంపల్లి గ్రామ ప్రజలు గత కొంతకాలం క్రితం ఉపాధి హామీ పనిలో కష్టపడటం జరిగిందని ఆ చేసిన కష్టానికి సంబంధించిన పైసలను వాళ్లకు దక్కకుండా సంబంధిత అధికారులు సొమ్మును మొత్తం కాజేసి పక్కదోవా పట్టించారని అలాంటి తప్పుడు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని మంగళవారం ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాధిత ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ గతంలో ఈ సమస్యపై స్థానిక సంబంధిత అధికారుల కార్యాలయాలను పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగిందని అన్నారు. స్థానిక సంబంధిత అధికారులు ఇట్టి సమస్యపై స్పందించి గ్రామాలలోకి వచ్చి ఉపాధి పనిలో జరిగిన అవకతవకల పట్ల ప్రజలకు జరిగిన నష్టం పట్లా సర్వే కూడా నిర్వహించడం జరిగిందని ఆ సర్వేలో సంబంధిత అధికారులు తప్పు చేశారని నిర్ధారణ కావడంతో 15 రోజులలో వారిని సస్పెండ్ చేస్తాం అని బాధిత ప్రజలకు హామీ ఇవ్వడం తో ఆందోళనలను విరమిచడం జరిగిందని తెలిపారు. కాలక్రమేణా అధికారులు ప్రజలకు ఇచ్చిన 15 రోజుల గడువు




ముగియ్యడంతో స్థానిక అధికారుల పనితీరు సర్వేకే పరిమితం అయ్యిందని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ముట్టడించడం జరిగిందని తెలిపారు. అనంతరం స్పందించిన కలెక్టర్ కార్యాలయం అధికారులు కాలక్రమేనా ఈ సమస్యకై చర్లకు సర్వేకు వచ్చి సర్వేలో అధికారులు తప్పు చేసారని నిర్ధారించడం జరిగిందని బాధిత ప్రజలతో ముకాముకి చేర్చలు జరిపి నష్టపోయిన బాధిత ప్రజలకు కచ్చితంగా న్యాయం చేస్తామని తప్పుడు అధికారులను సస్పెండ్ చేస్తామని హామి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.కానీ ఇప్పటికి 3 నెలలు కాలం గడుస్తున్నా బాదిత ప్రజలకు న్యాయం జరగలేదనిఆయన మండిపడ్డారు. సర్వేలు దేనికి చేశారని నష్టపోయిన ప్రజలకు న్యాయం చెయ్యడానికా, లేక తప్పుడు అధికారులను కప్పిపుచ్చె%శీ%దుకా, అని ఆయన ప్రశ్నించారు.కరువు పనిలో కూడా కక్కుర్తి పడ్డ తప్పుడు అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి నష్టపోయిన బాధిత ప్రజలకు న్యాయం చెయ్యాలని ఆయన అన్నారు. కలెక్టర్ స్పందించాలని ఇలాంటి తప్పుడు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు. లేని ఎడల ఉద్యమబాట తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగమణి, పున్నారావు ,సూరమ్మ, మంగ వేణి, నరసింహమూర్తి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరుకు న్యాయం, ధర్మమే గెలిచింది

## - రాజకీయ కుట్రలో భాగమే కవిత అరెస్టు
## - బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు : బండపల్లి అంజన్ కుమార్



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం లో అరెస్టై,5 నెలల పాటు జైల్లో ఉన్న కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం సంతోషకరమని, ఈ.డి, సిబిఐ దర్యాప్తు సంస్థలు కేవలం నమోదు చేసిన కేసులన్నీ రాజకీయ కక్ష సాధింపులో భాగమే కవితక్క అరెస్టు అని,సుదీర్ఘంగా విచారణ జరిపి, 493 మంది సాక్షులను విచారించినా నేరాన్ని రుజువు చేయలేకపోరని, ఆఖరికి ధర్మం, న్యాయమే గెలిచిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సాయి హర్షిని ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ బండపల్లి అంజన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - సుప్రీం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ : డాక్టర్ ద్యావ రాం రెడ్డి



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** వర్షాకాలం, శీతాకాలం వైరస్ ఫీవర్లకు పెట్టింది పేరు. ఈ కాలాల్లో వైరస్ ల సంక్రమణ అధికంగా ఉంటుంది. వర్షాకాలం, శీతాకాలంలో తరచుగా వాతావరణ మార్పులు చోటు చేసుకుంటాయి. తుఫాన్ల ప్రభావంతో కొన్నిసార్లు మబ్బు పెట్టి ఈదురు గాలులు వీస్తుండడం వల్ల వృద్ధులపై, చిన్నారులపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా జలుబు, దగ్గు, విష జ్వరాలు వెంటాడుతుంటాయి. పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉంటే ఒకరి నుండి ఇంకొకరికి వైరల్ ఫీవర్లు సంక్రమించే ప్రమాదం ఉంటుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ జిల్లా కేంద్రంలో సుప్రీం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డ్యూటీ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ద్యావ రాం రెడ్డి సూచించారు.

**డెంగ్యూ జ్వరం లక్షణాలు**

ఆకస్మికంగా అధిక జ్వరం రావడం (105 డిగ్రీలు),తీవ్రమ్మెన తలనొప్పి, కళ్ళు వెనుక నొప్పి, తీవ్రమైన ఉమ్మడి కండరాల నొప్పి, అలసట వికారం, వాంతులు అవుతాయిని, అతిసారం, చర్మంపై దద్దుర్లు (ఇది జ్వరం ప్రారంభమైన 2-5 రోజుల తర్వాత కనిపిస్తుంది). తేలికపాటి రక్తస్రావం, ముక్కు నుండి రక్తస్రావం, చిగుళ్ళలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు వంటివి కావడం లాంటి లక్షణాలు కనిపించినపుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని, ఇల్లు, ఇంటి ఆవరణ ప్రాంతాలను దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ ద్యావ రాంరెడ్డి ప్రజలను కోరారు.

# నేడు నిర్వహించనున్న ధర్నాకార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

## - రైతు రుణమాఫీ పై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
## - సీపీఐ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి : కడారి రాములు



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్థూపంవద్ద మంగళవారం సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి కడారి రాములు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవననిర్మాణ కౌన్సిల్ నిర్ణయం మేరకు పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ కాని వాళ్లందరికీ మాఫీ చేయాలని నేడు బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతులు, వ్యవసాయ, కార్మిక సంఘం నాయకులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరేపు క్రాంతి, పెంట శ్రీనివాస్, పెంట మల్లయ్య, కుమ్మరి లక్ష్మణ్, పెంట గణేష్, సిపిఐ రూరల్ మండలం కార్యదర్శి శీలం నర్సయ్య, తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సార్ రైతు రుణమాఫీ ఎక్కడ...?



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రైతు సంఘం దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతులందరికీ రెండు లక్షల రూపాయల ఏకకాలరుణమాఫీ చేయాలని రేషన్ కార్డు ఉండాలని పట్టాదారు పాస్ పుస్తకం ఉండాలని రకరకాల నిబంధనలు పెట్టి 60 శాతం మంది రైతాంగాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ద్రోహం చేసిందని రైతు సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం ముందర ధర్నా చేసి డిప్యూటీ తహసీల్దార్ కే వాణి గారికివినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు రైతాంగాన్ని మోసం చేసిందని అన్నారు. అప్పుడు చెప్పను మాటలు ఇప్పుడు అనేక నిబంధనలు పెట్టి కావాలని పట్టాదారు పాస్ పుస్తకం కావాలని ఆధార్ కార్డు తప్పు వచ్చింది బ్యాంక్ అకౌంట్ తప్పు వచ్చింది. పేర్లు తప్పులు వచ్చినాయి అనేక సాంకేతి కారణాలు చెబుతూ రైతులందరినీ రైతు వేదిక చుట్టూ బ్యాంక్ స్టేట్మెంట్లని బ్యాంకు చుట్టూ తిప్పుతూ రైతాంగాన్ని గందరగోళాన్ని గురిచేసిందని ముఖ్యమంత్రి ఒక మాట రెవెన్యూ మంత్రి గారు ఒక మాట వ్యవసాయ శాఖ మంత్రి గారు ఒక మాట ఎవరికి తోచిన మాటలు వారు చెబుతూ రైతులందరినీ గందరగోళం చేస్తున్నారు. దమ్మపేట మండలంలో 40 శాతం మందికి రుణమాఫీ అయింది ఇంకా 60 శాతం మంది రుణమాఫీ కాలేదు ఇంటికి వస్తాం అది చూస్తాం ఇది చూస్తాం అని మాయ మాటలు చెబుతున్నారు. రైతుల్ని మోసం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎటువంటి సరుకులు పెట్టకుండా ఎన్ని లక్షలు బాకీ ఉన్న రైతులకు మీరు చెప్పిన రెండు లక్షల రూపాయలు బ్యాంకులో అప్పు తీసుకున్న ప్రతి రైతుకి జమ చేయాలని రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# హైదరాబాద్ డిపో 1 వద్ద నిరసన

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ఆగస్టు 27 : నగరంలోని ఆర్ టీ సి కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆర్ టీ సి సిబ్బంది నల్లభడ్జి లతో నిరసన తెలిపారు. ప్రభుత్వం, ఆర్ టీ సి యాజమాన్యం కార్మికుల సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేసారూ మహాలక్ష్మి పథకం ద్వారా సరిపడా బస్ లు లేక కండక్టర్ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయాన్నీ ఎన్ని సార్లు తెలిపిన అధికారులు నిమ్మకు నిరేత్తి న విధంగా వ్యవహారిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతధికారుల ఒత్తిడి తో పని భారం ఎక్కువ అవుతుంది అని వారు వాపోయారు.

# సుప్రీంకోర్టు బెయిలు మంజూరు హర్షణీయం

## -కడిగిన ముత్యంలా బయటకు వచ్చిన ఎమ్మెల్సీ : కల్వకుంట్ల కవిత

## - బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు : కత్తెరపాక కొండయ్య



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : మద్యం పాలసీలో ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ కక్ష్యతో దర్యాప్తు సంస్థలు పెట్టిన కేసులో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆధారాల్లేని కేసులో ఐదు నెలలు జైలులో ఉంచడం చాలా బాధాకరమని, రాజకీయ కుట్రలలో భాగంగా తెలంగాణ సాధన ఉద్యమ నాయకురాలును అక్రమ అరెస్ట్ చేశారని, 166 రోజుల న్యాయ పోరాటానికి ఆఖరికి న్యాయం, ధర్మమే గెలిచిందని, కక్ష సాధింపు చర్యలో భాగంగా ఢిల్లీ మద్యం కేసులో అక్రమంగా అన్యాంగా ఈడి, సీబీఐ చేత కేసులు పెట్టించి జైల్లో పెట్టి బాధ పెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. చివరికి న్యాయమే గెలిచిందని, ఎమ్మెల్సీ కవితక్కకు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడం సంతోషకరమని అన్నారు.

# హైడ్రా కమిషన్ కు భద్రత పెంపు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : హైడ్రా కమిషనర్ రంగన్నాధన్ కు ప్రభుత్వం భద్రత పెంచింది. హైదరాబాద్ మధురనగర్ లోని వారి ఇంటివద్ద పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసింది. రంగనాత్ కు ముప్పు పొంచి ఉందని ఇంటెలిజెంట్ సమాచారం తోనే భద్రత పెంచినట్లు తెలుస్తుంది. నగరం లోని చెరువు లు, నాలాలు, కుంటల్లో అక్రమ నకట్టడాలాలు కూల్చి వేయడం లో రంగనాథ్ దుకుడుగా వ్యవహారిస్తున్నాడు దీంతో ముందు జాగ్రత్త గ అయన నివాసం దగ్గర సెక్రటరీ పెంచిన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన భూక్యా తిరుపతి నాయక్

## కొత్తపెల్లి తాజా మాజీ వైస్ ఎంపీపీ



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలందరికీ సీఎంఆర్ఏ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడం కోసం స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు గంగుల కమలాకర్ అన్న గారి సహకారంతో చింతకుంటలో దాదాపు 4 గురికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను కమలాకర్ అన్న ఆదేశాలు మేరకు నేడు తాజా మాజీ కొత్తపెల్లి మండల వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి ఇంటింటికి వెల్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భూక్యా తిరుపతి నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యానికి గురై వైద్యం కోసం అనేక కష్టాలు పడి అప్పులు చేసి తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకుంటే ఆర్థిక పరిస్థితి ఏర్పడి అనేక ఇబ్బందులు అవుతున్న సందర్భంగా ప్రభుత్వమే వైద్యానికి అయిన ఖర్చులకు గాను కొంత సహాయాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగానే చింతకుంట గ్రామానికి మంజూరు కావడం జరిగిందని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి మరియు స్థానిక మాజీ మంత్రివర్యులు గంగుల కమలాకర్ గారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారికి చింతకుంట గ్రామ ప్రజల వైపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# బిజేపి సభ్యత్వ నమోదులో మండలాన్ని ముందుంచాలి

## సన్నాహక సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకటరెడ్డి



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ నుండి ప్రారంభమయ్యే భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లాలోనే శంకరపట్నం మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. త్వరలో చేపట్టే భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనీల్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాక సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకటరెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు పండగ వాతావరణంలా జరపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్, వివిధ మోర్చాల మండల అధ్యక్షులు కనకం సాగర్, బిజిలి సారయ్య, జగ్గారెడ్డిలు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, వివిధ గ్రామాల బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకవర్గం శ్రీకారం క్రీడాకారులు ఎప్పుడూ ముందస్తున్నే ఉండాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు







కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రలో ఈరోజు పర్యటించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, ముందుగా కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ (%ూవీజ%) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన చైర్మన్ గైక్వాడ్ హన్మంతు గారికి మరియు పాలకవర్గ సభ్యులకు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పై వ్యవసాయ శాఖ అధికారులతో రైతువేదిక లో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోచారం భాస్కర్ రెడ్డి అభిమానులు నిర్వహించిన పబర్ వాలీబాల్ టోర్నమెంట్ హాజరై ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, రైతులు, క్రీడాకారులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# సుదీర్ఘంగా విచారణ సాగినా నేరం రుజువు కాలేదు

## - కడిగిన ముత్యం ఎమ్మెల్సీ కవితక్క

## - బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు : ముద్దం రవీందర్ గౌడ్



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను లిక్కర్ స్కామ్ కేసులో ఈ.డి,సీబీఐ సుదీర్ఘంగా 20 మాసాలుగా విచారణ జరిపినా,5 నెలల పాటు జైల్లో ఉంచి,493 మంది సాక్ష్యులను విచారించినా నేరం రుజువు కాలేదని, కేవలం రాజకీయ కక్ష సాధింపు లో భాగమే కవితక్క అరెస్టు అని,భారత అత్యున్నత న్యాయస్థానం మంగళవారం బెయిల్ మంజూరు చేయడంతో కడిగిన ముత్యంలా బయటికి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దం రవీందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం మెట్ పల్లి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేశారు బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచారు. 20 నెలల పాటు ఇన్వెస్టిగేషన్ చేసినా, 5 నెలలు జైలులో ఉంచి 493 మంది సాక్షులను విచారించినా నేరం రుజువు కాలేదని హర్షం వ్యక్తం చేశారు.

# అర్య వైశ్య విద్యార్థికి ఆర్థిక చేయూత



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : కరీంనగర్ పట్టణం లోని కిసాన్ నగర్ ప్రాంతానికి చెందిన నార్ల అరుణ్ కుమార్ ఇంజనీరింగ్ విద్యార్థికి పట్టణ ఆర్యవైశ్య సంఘం నేతలు ఆర్థిక చేయూత అందించారు . అరుణ్ కుమార్ తండ్రి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు . ప్రస్తుతం కొండగట్టు లోని జె ఎన్ టి యు లో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న అరుణ్ కుమార్ హాస్టల్ ఫీ ,కాలేజీ ఫీ కట్టలేని పరిస్థితి తలెత్తడంతో తల్లితండ్రులు కరీంనగర్ పట్టణ అర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ ని కలిసి అబ్బాయి చదువుకి సహాయం చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన పట్టణ అర్య వైశ్య సంఘం నేతలు మంగళవారం కరీంనగర్ లోని కార్యాలయములో అరుణ్ కుమార్ కు 6500/- రూపాయలతో పాటు బ్యాగ్ నోట్ బుక్స్ అందజేశారు. అలాగే.. పట్టణ అర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ రూ .5000/-,పడమటింటి సంతోష్ కుమార్ రూ.1000/- ,కోశాధికారి సూద్దాల వెంకటేష్ రూ.500/-, వాణిజ్య విభాగం చైర్మెన్ తోడుపునూరి హరి ప్రసాద్ బ్యాగ్ నోట్ బుక్స్ లను అందించారు. ఈ కార్యక్రమం లో పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయికృష్ణ, పట్టణ సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్, కార్యదర్శి ఏలిమేళ్ల సతీష్ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ సతీష్ యాదవ్ కు సన్మానం..! శుభాకాంక్షలు...!!

## - టి.ఎల్.యువసేన సభ్యులు





కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : ఆగస్టు 27 : కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఆత్మీయ మిత్రుడు, తూడి లచ్చయ్య (టి.ఎల్) యువసేన సభ్యుడు పల్మారి సతీష్ యాదవ్ ఎన్నికైన నేపథ్యంలో టి.ఎల్. కార్యాలయంలో టి.ఎల్.యువసేన సభ్యులు, తదితర నాయకులు పల్మారి సతీష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూనవేని రాజశేఖర్, రామిడి శ్రీనివాస్, పిట్టల మనోహర్, కొప్పుల వెంకటేష్, రాసురి రవీందర్,కాసం హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్




# జన్మాష్టమి స్పెషల్: శ్రీకృష్ణుడిగా ఈ స్టార్ హీరో యాప్ట్



టాలీవుడ్ హిస్టరీలో శ్రీకృష్ణుడిగా నటించిన చాలా మంది హీరోలు ఉన్నారు. కానీ లార్డ్ కృష్ణ స్ఫురద్రూపాన్ని తలుచుకోగానే ముందుగా గుర్తుకొచ్చేది నవరసనటసార్వభౌముడు నందమూరి తారక రామారావు. ఆయనను అభిమానులు సాక్షాత్తూ కృష్ణుని అవతారంగా కొలుస్తారు. అంతగా తారక రాముడు ఆ పౌరాణిక పాత్రకు యాప్ట్ అయ్యారు. ఆయన ఫోటోనే దేవుని గదుల్లోను పెట్టుకుని పూజించిన రోజులున్నాయి. అయితే తారక రాముని తర్వాత మళ్లీ ఆ పాత్రకు ఎవరు యాప్ట్? అంటే దానికి రకుల్ ప్రీత్ సింగ్ ఇచ్చిన సమాధానం ఆకట్టుకుంది. ఈ సోమవారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని భారతదేశంతో పాటు దాదాపు 170 దేశాల్లో శ్రీకృష్ణుని భక్తులు స్వామివారికి పూజలాచరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులతో పాటు, క్రిస్టియన్లు, ముస్లిములు దేవాది దేవుడు లార్డ్ శ్రీకృష్ణుని 'అంతర్జాతీయ కృష్ణ సేవా సమాజం (ఇస్కాన్)' ని సందర్శించడం సర్వత్రా చర్చనీయాంశం. ఇదే సమయంలో కృష్ణ భక్తురాలు రకుల్ ప్రీత్ సింగ్ కి ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. భారతీయ ఇతిహాసమైన మహాభారతాన్ని ఎప్పుడైనా సినిమాగా ప్లాన్ చేస్తే, శ్రీకృష్ణుడి పాత్రను రూపొందించడానికి ఆదర్శవంతమైన హీరో ఎవరు? అనేదానిపై ఇటీవల రకుల్ ప్రీత్ సింగ్ తన అభిప్రాయాన్ని షేర్ చేసింది. రకుల్ తొలిగా తన చిన్ననాటి జన్మాష్టమి వేడుకలను కూడా గుర్తుచేసుకుంది. చిన్నప్పుడు స్కూల్‌లో మేము దహీ హండి గురించి చాలా ఉత్సాహంగా ఉండేవాళ్లం. ఈ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషకరమైన అనుభవం. ఎనర్జీతో పాటు టీమ్ వర్క్ ఈ పండుగ స్ఫూర్తి. అలాగే గత ఏడాది నేను మహారాష్ట్రలోని దహీ హండికి మొదటిసారిగా హాజరయ్యాను. ఆ అనుభవం నిజంగా అద్భుతమైనది... అని తెలిపింది. అంతేకాదు పాఠశాల నాటకంలో రాధ పాత్రను నేను పోషించినట్లు గుర్తుంది. అందమైన ఘూన్‌ఘట్, ఆభరణాలు, పూలతో సంప్రదాయ వస్త్రధారణలో కనిపించడం చాలా ఉత్సాహంగా అనిపించింది. వేదికపై ప్రదర్శనలు ఇవ్వడం, నృత్యం చేయడం, స్నేహితులతో కలిసి ఆ వేడుకలో భాగం కావడం స్వచ్ఛమైన ఆనందాన్నిచ్చింది.. అని తెలిపింది. అలాగే తాను 'మధుర'ను సందర్శించినప్పటికీ జన్మాష్టమి సమయంలో నగరాన్ని సందర్శించే అవకాశం ఆమెకు ఎప్పుడూ లభించలేదని తెలిపింది. జన్మాష్టమి సమయంలో నేను అక్కడికి వెళ్లాలి, అది చాలా ప్రత్యేకంగా ఉంటుంది. అక్కడ ఉన్న శక్తి, ఆత్మ - భక్తితో సెలబ్రేషన్ చేస్తారు. ఇది చాలా అందమైన వేడుకగా ఉంటుంది. శ్రీకృష్ణుని సన్నిధిలోని గొప్ప అనుభూతితో ఒక దివ్య ప్రపంచంలోకి అడుగు పెట్టడం ఆనందాన్నిస్తుంది.. అని తెలిపింది. మహాభారతాన్ని సినిమాగా తీస్తున్నారా? కృష్ణుడి పాత్రను ఎవరు పోషించాలని మీరు అనుకుంటున్నారు? అని ప్రశ్నించగా.. శ్రీకృష్ణుడు బహుముఖ పాత్రలతో తెలివైనవాడు, కొంటెవాడు, మనోహరమైనవాడు.. లోతైన ఆధ్యాత్మిక భావనను కలిగిస్తాడు. ఈ లక్షణాలన్నింటినీ సమతుల్యం చేయగల ఆదర్శవంతమైన హీరో ఎవరున్నారు? అని అంటే..బహుశా మహేష్ బాబు లేదా హృతిక్ రోషన్.. అని రకుల్ అన్నారు. ఆ ఇద్దరిలో ఎవరైనా కృష్ణుడి ఉల్లాసభరితమైన లోతైన పార్శ్వాలను తన శక్తి , బహుముఖ ప్రజ్ఞతో తెరపైకి తీసుకురాగలరు అని వ్యాఖ్యానించింది.

# సలార్, బాహుబలి వైపు దూసుకు వెళ్తున్న 'స్త్రీ'



బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ స్త్రీ కి సీక్వెల్ గా రూపొందిన స్త్రీ 2 వసూళ్ల జోరు కంటిన్యూ అవుతోంది. ఒక చిన్న సినిమాగా మొదలైన స్త్రీ 2 జోరు చిన్న చిన్నగా పెరుగుతూ వచ్చింది. మొదటి వారంతో పోల్చితే రెండో వారంలో అత్యధిక వసూళ్లు నమోదు చేసిన స్త్రీ 2 సినిమా మూడో వారం లో కూడా తగ్గలేదు. ఆగస్టు 15న విడుదల అయిన స్త్రీ 2 సినిమా వంద కోట్ల వసూళ్లు సాధించినప్పుడే అంతా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పుడు స్త్రీ 2 వసూళ్లు ఏకంగా రూ.500 కోట్ల మార్క్ ను టచ్ చేసింది. ఇప్పుడు స్త్రీ 2 వసూళ్ల పరుగు ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందిన సలార్ సినిమా వసూళ్ల వైపు సాగుతున్నట్లుగా తెలుస్తోంది. సలార్ సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రూ. 406.45 కోట్లు రాబట్టింది. స్త్రీ 2 సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వసూళ్ల విషయానికి వస్తే ఇప్పటి వరకు రూ.402 కోట్లుగా సమాచారం అందుతోంది. ఈ వీకెండ్ లో సలార్ రికార్డ్ ను బ్రేక్ చేసే అవకాశాలు ఉన్నాయని బాక్సాఫీస్ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. మరో వైపు బాహుబలి 1 వసూళ్ల వైపు కూడా స్త్రీ 2 సినిమా వసూళ్లు దూసుకు వస్తున్నాయి. రజినీకాంత్ హీరోగా నటించిన 2.0 సినిమా కి రూ.407 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి. ఈ వీకెండ్ లో ఆ రికార్డ్ కూడా బ్రేక్ అవ్వడం ఖాయం అంటూ ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బాహుబలి 1 సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రూ.421 కోట్ల వసూళ్లను సొంతం చేసుకుంది. లాంగ్ రన్ లో స్త్రీ 2 సినిమా కచ్చితంగా బాహుబలి 1 వసూళ్లను బ్రేక్ చేయడం ఖాయం. అయితే పఠాన్ మరియు యానిమల్ వసూళ్లు మాత్రం రూ.500 కోట్లకు పైగా ఉన్నాయి. కనుక స్త్రీ సినిమా అక్కడి వరకు వెళ్లడం సాధ్యం కాకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# చీరందంలో మత్తెక్కిస్తోన్న నాగినీ అందం!



బాలీవుడ్ అందం మౌనీ రాయ్ అలియాస్ నాగిని ఎలివేషన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆందాల ఆరోబోతలో అమ్మడు ముందు వరుసలో ఉంటుంది. టూపీస్.. స్విమ్ షూట్ బికీనీల్లో చేసే రచ్చ అంతా ఇంతా కాదు. తెరిచిన పుస్తకం వలే అందాలు ఆరబోస్తుంది. సందర్భం ఏదైనా మౌని ఘాటు ఫోజులకు ఎవరైనా ఫ్లాట్ అవ్వాల్సిందే. అంతగా గ్లామర్ ఎలివేషన్ పై దృష్టి పెడుతుందీ నాగిని. తాజాగా అమ్మడు చీరందంలో కవ్వింపు చర్యలకు దిగిందిలా. ఇదిగో ఇక్కడిలా డార్క్ బ్లూ కలర్ చీరందంలో నడుం అందాల్ని హైలైట్ చేసింది. మ్యాచింగ్ తెలుపు రంగు బ్లౌజు ధరించి చూపరులను ఆకర్షించింది. నేలపై పడుకుని ...పరుపుపై తలకి సపోర్టు గా చేయిని పెట్టి కెమెరాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. అమ్మడి స్కిన్ టోన్ పాల నురుగుల సౌందర్యమే. సొగసరి మ్యాకప్, అలంకరణ మౌనీని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. మౌని రాయ్ మల్టీట్యాలెంటెడ్. మోడలింగ్ నుంచి అటుపై గాయనిగా..నటిగా ఫేమస్ అయింది. తొలుత సినిమాలకన్నా టీవీషోలతోనే మౌనీరాయ్ బాగా ఫోకస్ అయింది. పాప్ ఆల్బమ్ సింగర్ గానూ మౌనీరాయ్ శ్రోతల్ని అలరించింది. బాలీవుడ్ లో వరుసగా అవకాశాలు అందుకుంటుంది. మునుపటి కంటే మరింత వేగంగా పనిచేస్తోంది. గత ఏడాది ఖాళీగా ఉన్నా 2024 లో మాత్రం నాలుగైదు కమిట్ మెంట్లతో కనిపిస్తుంది. ఆ మధ్య %-%బ్లాకౌట్%-% అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇటీవలే రిలీజ్ అయిన జాన్ అబ్రహం %-%వేద%-%లోనూ స్పెషల్ అప్పిరియన్స్ తో అలరించింది. ఆ సినిమా ఫ్లాప్ అయినా మౌనీ రాయ్ పెర్ఫార్మెన్స్ కి మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఆమె నటిస్తోన్న మరో రెండు చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి.



# హిందీ లెక్క.. ఇస్మార్ట్ కంటే లైగర్ డబుల్ బెటర్..

లైగర్ డిజాస్టర్ తర్వాత పూరి జగన్నాథ్ రెండేళ్లు గ్యాప్ తీసుకొని డబుల్ ఇస్మార్ట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ చిత్రంతో కచ్చితంగా పూరి జగన్నాథ్ బౌన్స్ బ్యాక్ అవుతాడని అందరూ భావించారు. అయితే పూరి జగన్నాథ్ తనకి అలవాటైన రెగ్యులర్ టెంప్లెట్ లోనే డబుల్ ఇస్మార్ట్ కథని కూడా చెప్పే ప్రయత్నం చేశాడు. దీంతో ఈ చిత్రాన్ని ప్రేక్షకులు పూర్తిగా తిరస్కరించారు. మెమొరీ చిప్ ట్రాన్స్ ఫర్ అంటూ కొత్త పాయింట్ టచ్ చేసిన కూడా కథనం విషయంలో పూరి జగన్నాథ్ పెద్దగా మార్పులు చేయలేదు. ఇస్మార్ట్ శంకర్ సూపర్ హిట్ కావడంతో దానికి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ చేశారు. అయితే ఇస్మార్ట్ శంకర్ మీద ఉన్న క్రేజ్ కూడా డబుల్ ఇస్మార్ట్ కి కలిసి రాలేదనే మాట వినిపిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు ఓపెనింగ్స్ చాలా దారుణంగా వచ్చాయి. మొదటి ఆటకే డివైడ్ టాక్ రావడంతో ప్రేక్షకులు ఈ చిత్రాన్ని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. దీంతో మూవీ థియాట్రికల్ బిజినెస్ లో కనీసం 25 శాతం కలెక్షన్స్ కూడా డబుల్ ఇస్మార్ట్ రికవరీ చేయలేదు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com